నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

బాలానగర్ ఉత్తమ ఎంపీడీవోగా 'డి.శరత్ చంద్రబాబు'

నవతెలంగాణ-బాలానగర్



బాలానగర్ మండల అభివృద్ధి అధికారి శరత్ చంద్ర బాబు ఉత్తమ ఎంపీడీవో అవార్డును డి.శరత్ చంద్రబాబు ఎన్నికైయ్యారు.మహబూబ్‌నగర్ జిల్లాలో గురువారం పంద్రాగస్టు సందర్భంగా జిల్లాలోని ఉత్తమ ఉద్యోగు లకు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌రెడ్డి ,మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే దేవరకద్ర జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అందజేశారు. సందర్భంలో ఉత్తమ ఎంపీడీవో అవార్డును బాలానగర్ ఎంపీడీవో డి.శరత్ చంద్రబాబు అందుకున్నారు.

ఉత్తమ గ్రామపంచాయతీగా మల్లేపల్లి

నవతెలంగాణ- బాలానగర్

రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో రాజాపూర్ మండలంలోని మల్లేపల్లి గ్రామపంచాయతీకి అవార్డు లభించింది.ఈ మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సమక్షంలో మల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి జీషన్ అలీకు అవార్డును అందజేశారు.తన గ్రామ పంచాయితీకి అవార్డు రావడం పట్ల ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జీషన్ అలీ సంతోషం వ్యక్తం చేశారు.చిత్రంలో డీపీఓ పార్థసారథి, మండల స్పెషల్ ఆఫీసర్ ఇందిరా, ఎంపీఓ వెంకట్ రాములు, మల్లేపల్లి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శశిధర్ తదితరులు ఉన్నారు.



ఫోటో 8

విద్యార్థులకు బూట్ల పంపిణీ



నవతెలంగాణ-హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో అమ్మ మదర్ కమిటీ అధ్యక్షురాలు సవిత విజయ సింహారెడ్డి విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠలను శ్రద్ధగా విని నాణ్యమైన విద్యను అలవర్చుకొవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన మాజీ వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-గండీడ్



ఉమ్మడిగండీడ్ మండల మాజీ వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్ గురు వారం స్వాతంత్రదినోత్సవ సంద ర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్, మాజీ మంత్రి కల్వ కుంట్ల తారక రామారావును కలిసి స్వాతంత్ర శుభాకాంక్షలు తెలియ జేశారు.

ఆడకూతురు పెండ్లికి ఆర్థిక సాయం



నవతెలంగాణ రాజాపూర్

మండలంలోని సింగమ్మగూడ తండా గ్రామ పంచాయతీలోని రాయికుంట తండాకు చెందిన సభావాట్ రాం దాస్ నాయక్ కూతురు నిర్మల వివాహానికి రూ.10వేలుయువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంద జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చాందీ నర్సింహ నాయక్, మాజీ ఉప సర్పచ్ దశ్రు నాయక్, మాజీ వార్డు మెంబర్ బాబ్యా నాయక్, వాల్య నాయక్, రఘు నాయక్, లాలు నాయక్, రమేష్ నాయక్, తిరుపతి నాయక్, నర్సింలు నాయక్, జీవన్ నాయక్, బల్కోటి నాయక్, సంతోష్ నాయక్, శంకర్ నాయక్, లచ్చిరామ్ నాయక్, శ్రీనివాస్ నాయక్ తండా గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత గాంధీజీ చిత్రపటానికి వినతి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం 26 వేలకు పెంచాలని వినూత్నంగా గాంధీజీ చిత్రపటానికి వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కాంట్రాక్టు కార్మికులు వినూత్నంగా నిరసన చేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.సురేష్ మాట్లాడుతూ గాంధీయ,వాద సిద్ధాంతం పునాదులపై నడుస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను తక్షణమే పర్మినెంట్ ఉద్యోగులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఆనాడు గాంధీ స్వాతంత్ర సంగ్రామం నడిపిందే స్వేచ్ఛ సమానత్వం కోసం అని 78 స్వాతంత్ర రాజ్యంలో కార్మికులు కనీస వేతనాలకు కూడా నోచుకోలేని దుస్థితి నెలకొన్నదన్నారు. కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన పాశవిక సామూహిక అత్యాచారం సభ్య సమాజానికి తలవంపుగా మారిందన్నారు. వైద్య రంగంలో పనిచేస్తున్న మహిళ సిబ్బంది మానప్రాణాలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్‌యూనియన్‌నాయకులు, కార్మికులు మొగులయ్య,జే. నరసింహ, గోపాల్ నాయక్, రంగన్న, బాలకోటి,బాలరాజ్, యాదయ్య, అంజిలయ్య, మహేష్, కొండయ్య, రాఘవేందర్,నైసన్, కృష్ణ,భీమయ్య, వసంత, లక్ష్మమ్మ, నాగమ్మ, వెంకటమ్మ,లక్ష్మి, సువర్ణ,అంజమ్మ, లక్ష్మమ్మ, నాగమణి, బాలమణి, కవిత, లక్ష్మి,సునీత,చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిల్లి మహాజ్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



నవతెలంగాణ- మహబూబ్ నగర్

మిల్లి మహాజ్ మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ముందుగా క్లాక్ టవర్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడి నుంచి ప్రారంభమైన తిరంగార్యాలీ అశోక్ టాకీస్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా మిల్లి మహాజ్ ప్రతినిధులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లిం సమరయోధుల పాత్ర ఎంతో ఉందన్నారు. వేలామంది మంది ఉలేమాలు స్వాతంత్ర్య ఉద్యమంలో తమ ప్రాణాలు, ఆస్తులను త్యాగం చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో మిల్లిమహాజ్ చీఫ్ ప్యాట్రన్ ఖాజా ఫయాజుద్దీన్ అన్వర్ పాషా, కన్వీనర్ తఖీ హుస్సేన్, ఆయా పార్టీలు,సంఘాల ప్రతినిధులు అబ్దుల్ హాదీ,జాబిర్ బిన్ సయీద్ జాకీర్ అడ్వకేట్ ఖుద్దుస్ బే గ్ హాఫిజ్ ఇద్రీస్, తయ్యబ్ న్వార్ అబ్దుల్లా సున్నీనూరుల్లా ఖాన్,మొయిజ్,వాజిద్,సాదతుల్లా హుస్సేని, అహ్మద్ అలీ సనా , సిరాజుద్దీన్,అబ్దుల్ ఖదీర్,ఇసాక్,అంజద్ ఫయాజ్, అజ్మత్, అవేజ్ పాల్గొన్నారు

అదుపుతప్పి లారీ బోల్తా

-తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-గండీడ్



అదుపుతప్పి లారీ బోల్తా పడిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని రంగారెడ్డిపల్లి సమీపంలో గురువారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం నాందేడ్ నుంచి చెన్నై వెళ్తున్న కోళ్ల దాణా లారీ గురువారం తెల్లవారు జామున అదుపుతప్పి రోడ్డు కిందకు వరి పొలంలోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో ఎలాంటి గాయాలు కాలేవని బాధితులు తెలిపారు.

స్వేచ్ఛ సామాజిక న్యాయం అందించడమే

ప్రజాపాలన లక్ష్యం

- రాష్ట్ర ఎక్సైజ్ సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి
- స్వరాష్ట్రంలో ప్రజాస్వాంక శకం ఆరంభం
- ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నాం
- 10 సంవత్సరాల తర్వాత గ్రామీణ ప్రాంతాల ప్రజల మొహంలో సంతోషం
- 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలోఎమ్మెల్యేలు,కలెక్టర్లు, ప్రధాన నాయకుల హజరు

స్వరాష్టమైన తెలంగాణలో ప్రజాశకం మొదలైంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని తప్పకుండా అమలు చేస్తాం.. ప్రధానంగా ఇచ్చిన వాగ్దానాలలో ఆరు గ్యారెంటీ లపై దృష్టి సారించాం. ఇప్పటికే ఉచిత బస్సు,రుణమాఫీ, గృహజ్యోతి వంటి పథకాలను సంపూర్ణంగా అమలు చేశాం. 10 సంవత్సరాల తెలంగాణ రాష్టం ప్రజల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయి. వీరి ఆశలను వమ్ము చేయకుండా తెలంగాణ రాష్టాన్ని దేశంలోనే అగ్ర భాగాన నిలబెడతామని పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కష్ణారావు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఎస్సీ ఉప కులాల సహకార సంఘం చైర్మన్ ప్రీతం ఢిల్లీ అధికార ప్రతినిధి జితేందర్ రెడ్డి రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ జితేందర్ రెడ్డి అన్నారు. ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జరుపుకున్నారు.



మహబూబ్‌నగర్‌లో మంత్రి

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పారదర్శక పాలన, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం అందించేలా తమ ప్రభుత్వం ప్రజా పాలన లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం అయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు తమ ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేసేందుకు కంకణం కట్టుకున్నదని తెలిపారు. ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకం కింద 83.33 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించు కున్నారని తెలిపారు. దీనిద్వారా ఆర్టీసీకి 40.32 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా జిల్లాలో 4 లక్షల 50 వేల గృహాలు నిర్మించను న్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్మించనున్నామని తెలిపారు.గృహజ్యోతి పథకం కింద 1,19,834 మందికి జీరో బిల్లులు జారీ చేయడం జరిగిందన్నారు.రైతు పంట రుణమాఫీలో భాగంగా మొదటి విడత 42,291 మంది రైతులకు రూ.232 కోట్లు, రెండవ విడత 22 వేల 148 మంది రైతులకు 218 కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేసినట్లు వెల్లడించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో సాంస్కృతికప్రదర్శనలుఆకట్టు కున్నాయి. ఆయా శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సైతం మంత్రి సందర్శించారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే





గద్వాలలో...

అరుణ, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,జిల్లాఎస్పీ జానకి, అదనపు కలెక్టర్‌మోహన్‌రావు, మహబూబ్‌నగర్, దేవరకద్ర ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నారాయణపేట జిల్లా సర్వతో ముఖాభివద్ధికి మనమంతా కంకణ బద్దులు కావాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ఆర్.గుర్నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటుచేసిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్,శిక్షణ కలెక్టర్ గరిమా నరులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాలు సహకార అభివద్ధి సంస్థ చైర్మన్ ప్రీతమ్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా సమీకత కార్యాలయాల సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రీతమ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,జిల్లాఎస్పీఆర్.గిరిధర్, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డితో కలిసి జాతీయ పతాకావిష్కరణ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివద్ధి పథంలో ముందుంచామని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి. చిన్నారెడ్డి అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానం లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వేడుకలను ఘనంగా నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి. జితేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



నాగర్‌కర్నూల్‌లో చిన్నారెడ్డి



నారాయణపేటలో...



వనపర్తిలో...

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



మహబూబ్‌నగర్‌లో

మహబూబ్‌నగర్ : పారదర్శక పాలన, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం అందించేలా తమ ప్రభుత్వం ప్రజా పాలన లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం అయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఆయా శాఖల అభివృద్ధిని తెలియజేసే విధంగా రూపొందించిన శకటాలు,విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ,జిల్లాఎస్పీ జానకి,అదనపు కలెక్టర్ మోహన్ రావు, మహబూబ్ నగర్, దేవరకద్ర శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

బాలానగర్ : వాడవాడల్లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై ఆ అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు పోలీస్ స్టేషన్ పై ఎస్సై తిరుపాలజీ. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద చైర్మన్ ప్రభాకర్ రెడ్డి వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద అధికారి ప్రశాంత్ రెడ్డి,శాఖ గ్రంథాలయం వద్ద అధికారి లలిత, మండల అభివృద్ధి కార్యాలయం పై స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఉపాధి హామీ కార్యాలయం వద్ద ఇంచార్జ్ ఎంపీడీవో విజయ కుమారి. వెలుగు కార్యాలయం పై అధ్యక్షురాలు. తహసీల్దార్ కార్యాలయం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.మాజీ ఎంపీపీ బి యాదగిరి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడిగుట్ట శంకర్ నాయక్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి. వెంకట్ నాయక్, మార్కెట్ కమిటీ జగన్ నాయక్, ప్రతాప్. పలువురు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

మహబూబ్ నగర్ : దేశంలో హిందూ ముస్లింలు బాయ్ బాయ్‌గా మెలగాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు కోరారు. గురువారం సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయం దగ్గర జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ హిందూ, ముస్లింలందరూ సోదరా భావంతో ఉండాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రకాంత్, రాజ్‌కుమార్ ప్రశాంత్,భరత్,ఈశ్వర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనం దేశంలో స్వేచ్ఛాగా ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.గురువారం 78 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్‌తో కలిసి ఆయన జండా విష్కరణ చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్,సంజీవ్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు వసంత,కాంగ్రెస్ నాయకులు సత్తూర్ చంద్రకుమార్‌గౌడ్, ఎన్‌పి వెంకటేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, మాజీ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుఅనిత,ఫయాజ్,సాయిబాబా, రాములుయాదవ్,ఆజ్మత్ ఆలి పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ తిరుపతయ్య, పోలీస్ స్టేషన్ పై ఎస్ఐ శేఖర్ రెడ్డి జాతీయ జెండాను విష్కరించారు.అనంతరం స్వీట్లు పండ్లు వంపి ణీ చేశారు. కార్యక్రమంలోనాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హన్వాడ : మండలంలో మువ్వన్నెల జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో యశోదమ్మ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిష్టనాయక్, జాతీయ జెండాను ఎగురవేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలరాజ్,సింగిల్ విండోచైర్మన్ వెంకటయ్య ,నాయకులుకొండ లక్ష్మయ్య ,బాలయ్య పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలోని రక్షకభటుల నిలయంలో గురువారం జాతీయ పతాకాన్ని ఎస్సై రవినాయక్ ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్రదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పోలీసుల బృందం తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : దివిటీపల్లి డబల్‌బెడ్ రూమ్ లలో జాతీయ జెండాను పంచాయితీ కార్యదర్శి రవికుమార్ జాతీయ జెండాను ఎగుర వేశారు.ఈ కార్యక్రమంలో డబుల్ బెడ రూమ్ అభివృద్ధి పోరాట ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, డబల్‌బెడ రూమ్ అభివృద్ధి వేదిక అధ్యక్షులు సురేందర్‌రెడ్డి నాయకులు రాఘవేందర్ గౌడ్, బసవరాజ్ అనుప, ఆంజనేయులు,శశికుమార్ ,భాస్కర్,రామాంజనేయులు, మురళి, బాలచందర్, సంజయ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ రాజునాయక్, వ్యవసాయ కార్యాలయంపై, ఏవో సిద్ధార్థ, పోలీస్ స్టేషన్పై, ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పై డాక్టర్ శివకాంత్, పీఏసీఎస్ కార్యాలయంపై వైస్ చైర్మన్ అల్వాల్ రెడ్డి, మండల శాఖ అధికారులతో కలిసి జండాలను ఎగరవేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి గాంధీ గ్రాహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్‌లో

మహబూబ్‌నగర్ : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సీఐటీయూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం పలుచోట్ల జాతీయ జెండాను ఎగరవేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం,మెడికల్ రిప్రజెంటీస్ సంఘం, ప్లంబర్ అసోసియేషన్, బిల్డింగ్ పెయింటర్స్ యూనియన్, హమాలీ సంఘం, మున్సిపల్ యూనియన్, సిడబ్ల్యుసి గోదాం హమాలీ యూనియన్, అనుబంధ సంఘాల జిల్లా కార్యాలయాల దగ్గర జాతీయ జెండాను నాయకులు ఎగురవేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే. గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,పట్టణ అధ్యక్షులు పడాల వెంకటయ్య, జిల్లా కార్యదర్శి వరదగాలన్న, గంజి వెంకన్న,జిల్లా అధ్యక్షులు గోనెల రాములు, వరద లక్ష్మయ్య, ఎర్ర వెంకటయ్య ,జిల్లా కార్యదర్శి ముక్తారాన్ అరీఫ్‌ఖాన్, నజీర్, మౌలానా, జహీర్, కార్యదర్శి మహేష్ ,చంటి ,మల్లేష్, సంఘం గౌరవాధ్యక్షులు సంఘ గౌరవాధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, సంఘం జిల్లా కార్యదర్శి నసీర్, అధ్యక్షులు సూరి మాజీ అధ్యక్షులు విశ్వనాథం ,శంకర్,,గోనెల ఆంజనేయులు, గోనెల రాజు ,గోవర్ధన్ గోకరి నరసింహులు,సీఐటీయూ జిల్లా కోశాధికారి బి.చంద్రకాంత్, ఎర్రనరసింహులు, విశ్వనాథం, కేశవులు పాల్గొన్నారు.

జడ్చర్ల: గాంధీట్రస్ట్ ఆవరణలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా సామాజికవేత్త సీ,అనిల్‌కుమార్ నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరించారు.కార్యక్రమంలోతెలుగు సత్తయ్య,అయ్యన్న,బాగి కృష్ణయ్య, బాగీ కృష్ణయ్య, ఎండి ఖయ్యూం వడిక్య రమేష్ నాయక్ లోకేష్ నాయక్, రాజు,శ్రీను,రమేష్ ,కార్మికులు పాల్గొన్నారు.

జడ్చర్ల : బాలుర పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హాజరయ్యారు.విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎమ్మెల్యే కానుకగా జడ్చర్ల నియోజక వర్గంలో 27 వేల మంది ప్రభుత్వ పాఠశాలల,కళాశాలల విద్యార్థులకు బూట్లను ఉచితంగా అందించారు.



జడ్చర్లలో..



మిడ్జిల్‌లో..



మహమ్మదాబాద్‌లో..

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

- సీఐటీయూ ఆధ్వర్యంలో జన జాగారణ



నవతెలంగాణ- జడ్చర్ల

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతోకార్మికులు ముందుకెళ్లాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు ,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జడ్చర్ల స్థానిక ఎంపీడీవో కార్యాలయం మందు జన జాగరణ కార్యక్రమం అర్ధరాత్రి ఒంటిగంట వరకు నిర్వహించారు.ఈసందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ.రాములు మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని, కాపాడుకుందాం అనే నినాదంతో జనజాగరణ కార్యక్రమం చేశా మన్నారు.బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని తెలిపారు. ఈ ప్రభుత్వం కేవలం కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని స్వలంబనను తాకట్టు పెడుతున్నదని, నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు కట్టబెడుతున్నదని ఆరోపించారు.అలాగే మన జాతీయ వనరులను, సంపదను లూటీ చేస్తున్నదని మండిపడ్డారు. ఎందరో త్యాగధనుల పోరాట యోధుల ప్రాణత్యాగాలతో భారత స్వతంత్రాన్ని సాధించుకున్నామన్నారు. కానీ బీజేపీప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదన్నారు. సామాన్యులకు మాటల్లో, సంపన్నులకు మూటల్లో,వడ్డించే విధంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. అత్యంత కీలకమైన వ్యవసాయ పారిశ్రామిక విద్య వైద్యరంగానికి, ఈ బడ్జెట్ ప్రాధాన్యత ఇవ్వలేదని, అన్ని రంగాల్లో కార్పొరేట్లకు పెద్దపీట వేసిందని పెర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 2011 చట్ట సవరణ ప్రకారం కార్మికులకు కనీసం వేతనం రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. అదేవిధంగాసంఘటిత, అసంఘటిత రంగాల్లో ఈఎస్ఐ పీఎఫ్ వర్తించేలాచూడాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలోకృష్ణ,మహేష్,విద్యాసాగర్, చెన్నకేశవులు,రాజు,శ్రీనివాస్,నాగమ్మ,అంజమ్మ,నాగమణి,విజయ, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు మద్దతుగా సీఐటీయూ జిల్లా నాయకులు కిల్లె గోపాల్

గురువారం జడ్చర్ల మున్సిపల్ కార్మికులు రిలే నిరాహార దీక్షల సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు కిల్లె గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి, జడ్చర్ల మున్సిపల్ కార్మికుల శిబిరం వద్దకు వచ్చి కార్మికులకు మద్దతిచ్చారు. కమిషనర్ నిర్లక్ష్య వైఖరి మూలంగానే కార్మికులు రోడ్డుపైన పడాల్సిపరిస్థితి వచ్చిందన్నారు. స్థానిక సమస్యలపై దశల వారి పోరాటాలు చేస్తున్న కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నకమిషనర్ విధానాన్ని తీవ్రంగా ఎండకట్టాలన్నారు. అనంతరం జిల్లా నాయకులు వారు కమిషనర్‌ని ఫోన్లో సంప్రదించగా సొంటే రాజయ్య కేవలం కార్మికులతో చర్చిస్తాం తప్ప రాష్ట్ర, జిల్లా నాయకులు ఎవరూ రావద్దని ఫోన్‌లోనే సమాధానం ఇచ్చారన్నారు. అనంతరం ముఖ్య నాయకులతో కలిసి మహబూబ్‌నగర్ కలెక్టర్‌కి కార్మికులు విధులు నిర్వహించుకుంటూ కార్మికులు నిరసనలు చేస్తుంటే కమిషనర్ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్న విషయాన్ని,కార్మికుల సమస్యలపై కూడా వినతి పత్రం అందజేశారు. విషయమై మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిని వెంటనే జెడ్పీ సీఈఓకి ఎంక్వయిరీ కోసం ఆ యొక్క లెటర్ ఫార్వర్డ్ చేస్తామని హామీ ఇచ్చారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శుక్రవారం ఆగస్టు 16, 2024 www.navatelangana.com

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం: ఏఎస్పీ రాందాస్



నవతెలంగాణ-పాన్‌గల్

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అడిషనల్ ఎస్పీ రాందాస్ అన్నారు. గురువారం గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ప్రమోషన్లు పొందిన గిరిజన ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్, ఉద్యోగుల సంఘాల జిల్లా కార్యదర్శి అర్జున్ ఆధ్వర్యంలో 25 మంది ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు కబీర్దాస్, సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రు నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు శివ, జిల్లా అధికారి వరలక్ష్మి, గిరిజన సంఘం నాయకులు సుధాకర్ నాయక్, సేవా సంఘం జిల్లా నాయకులు జాత్య నాయక్, ఉద్యోగ సంఘాల జిల్లా నాయకులు లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్, గోపాల్ నాయక్, సూర్య నాయక్, ప్రధానో పాధ్యాయురాలు తారాబాయి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండా ఎగుర వేస్తున్న ముఖ్యఅతిథి ప్రీతం

సంక్షేమ కార్యక్రమాలతో అభివృద్ధి పథం

- అన్ని వర్గాల అభివృద్ధికి శ్రీకారం
- రాష్ట్ర షెడ్యూల్డు కులాలు సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతమ్



ప్రీతమ్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాలు సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతమ్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా సమీకృత భవనం ఆవరణలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రీతమ్ ముఖ్య అతిథిగా హాజరై కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ ఆర్.గిరిధర్, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి జాతీయ పతాకాన్ని ఎగు చేశారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందన్నారు. ఇందరమ్మ గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకూ 81 లక్షల 48వేల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా జిల్లాలో 6,824 మంది పేదలు కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి నియోజక వర్గంలో 3,500 ఇండ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 74, 918 మంది లబ్ధి పొందుతున్నారన్నారు. గృహ జ్యోతి పథకం కింద జిల్లాలో ఇప్పటి వర కూ 73,475 మందికి జీరో బిల్లులు జారీ చేసింద న్నారు. జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం కింద మొత్తం 41,780 మంది రైతులకు రూ28.30 కోట్లు మాఫీ అయ్యాయన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. అనంతరం స్వాతం త్ర్య సమరయోధులు స్వర్గీయ బలరాం భార్య సీతమ్మను సత్కరించారు. వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు, మహిళా సంఘాలకు చెక్కులు అందజేశారు. అనంతరం అటవీ, విద్యా, ఆరోగ్య, గ్రామీణాభివృద్ధి శాఖ, ఉద్యానవన తదితర శాఖలు తాము చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన ప్రారంభించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం.నగేష్, జిల్లా అధికారులు, స్వాతంత్ర్య సమర యోధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారం



నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పోలీస్ సేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న బీచుపల్లి గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి ప్రీతం, కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పీ ఆర్.గిరిధర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తోటి సిబ్బంది అభినందించారు.

ఉత్తమ సీసీగా..

వీపనగండ్ల: మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో సీసీగా విధులు నిర్వహిస్తున్న మాధవస్వామి ఉత్తమ సీసీగా ప్రశంస పత్రం అందుకున్నారు.





జాతీయ జెండా ఎగుర వేస్తున్న ఎస్పీరావుల గిరిధర్



పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో..



పాన్‌గల్ మండలంలో..



అమరచింతలో..




మదనాపురంలో..



వాడవాడల్లో

ఎగిరిన మువ్వనెల జెండా

వనపర్తి జిల్లాలో వాడవాడల్లో మువ్వనెల జెండా రెపరెపలాడింది. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో ఆయాశాఖల అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. అంతకు మందు పాఠశాలల విద్యార్థులు జాతీయ పతాకాలు చేతభూని స్వతంత్ర్య పోరాట యోధులను స్మరిస్తూ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషదారణ, సంస్కృతిక కార్యమ్రాలు అలరిచాయి.









నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో స్వాతంత్ర్య దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండా ఎగుర వేశారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

జిల్లా పోలీస్ కార్యాలయములో ఎస్పీ రావుల గిరిధర్ జాతీయ జెండా ఎగుర వేశారు. అనంతరం సాయుధ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనతరం సిబ్బందికి స్వీట్లు అందజేశారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ ప్రీతమ్ హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ఛీర్ల చందర్ జెండా ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని తెలుగుగేరిలోని మత్స్యకార పారిశ్రామిక సొసైటీ కార్యా లయంలో సొసైటీ అధ్యక్షులు బులె మోని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు ఉండే కోటి లక్ష్మయ్య మువ్వన్నెల జెండా ఎగురవేశారు.

ఆత్మకూరులో..

ఆత్మకూర్: పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ఎస్.శిరీష, తాసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు రాజు, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్‌యాదవ్, మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో సుజాత , ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ హరి నారాయణ, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ శివకుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నరేందర్, వివిధ కార్యాలయాలలో సంబంధిత అధికారులు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఎగుర వేశారు. ఆయాకార్యక్రమా ల్లో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధు లు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అబ్రహం లింకన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శేఖర్ రెడ్డి, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రమోద, ఇతర శాఖల అధికారులు వారి కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. స్వాతం త్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకొ ని పాఠ శాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతు లు అందజేశారు. తిర్మలాయపల్లెలో ప్రధానోపాధ్యాయుడు కదిరే లక్ష్మయ్య దాతల సహకారంతో టై, బెల్టులు, కర్వెన గ్రామంలో నాయకులు శివరాములు విద్యార్థులకు నోట్ పుస్తకాలు, కొన్నూర్ గ్రామంలో (ఫ్రెండ్స్) యువజన సంఘం సభ్యులు గూడూషా విద్యా ర్థులకు రూ.20 వేల విలువ గల బహుమతుల, అంగన్‌వాడీ చిన్నారులకు ఆట వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారు లు, నాయకులు పాల్గొన్నారు.

అమరచింతలో..

అమరచింత: తాసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో బి.రమేష్‌రెడ్డి, పురపాలక కార్యాలయంలో చైర్‌పర్సన్ వి.మంగమ్మ , ఆయా కార్యాలయాల్లో అయాశా ఖల అధికారులు, పాఠశాలలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఎగరవేశారు. ఆయా కార్యక్రమాల్లో పుర పాలక కమిషనర్ నూరుల్ నజీబ్, ఎంపీడీవో శ్రీనివాసులు, వైస్ చైర్మన్ జిఎస్. గోపి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్లలో..

వీపనగండ్ల: తాహసీల్దార్ కార్యాలయం వద్ద డీటీ కృష్ణమూర్తి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై నందకర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాసరావు, పీహెచ్‌సీ వద్ద డాక్టర్ ప్రియాంక, మండల మహిళా సమైక్య కార్యాలయం వద్ద అధ్యక్షురాలు శాంతమ్మ వ్యవసాయ కార్యాలయం వద్ద డాకేశ్వర్ గౌడ్, ఉమ్మడి మండలం లోని కొప్పునూరు సింగిల్ విండో కార్యాల యంలో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, ఆయా గ్రామ పంచాయతీ దగ్గర పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలల్లో ప్రధా నోపాధ్యాయులు జాతీ జెండా ఎగుర వేశారు.



ఆత్మకూరులో జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్



వీపనగండ్ల మండలంలో..



పెబ్బేరు ప్రెస్‌క్లబ్‌లో...



వీపనగండ్ల మండలంలో బహుమతుల అందజేత..



మదనాపురం మండలంలో..





పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు: తాసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో లక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ , ఎమ్మార్సీలో ఎంఈఓ జయరాములు, ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు బలవర్ధన్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో చంద్రమౌళి, గ్రంథాలయంలో నిర్వాహకురాలు జ్యోతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సౌమ్యశ్రీ, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కోదండ రామ్ రెడ్డి, మార్కెట్ కార్యాలయంలో ఈవో బాలరాజు, విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు బాలస్వామి, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఎగుర వేసి స్వీట్లు పంపిణీ చేశారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పాన్‌గల్‌లో..

పానగల్: మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై, ఆయా కార్యాలయాల్లో అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగుర వేశారు. తెల్లరాళ్లపల్లి తండాలో జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి నర్మదా, మాజీ సర్పంచ్ శాంతమ్మ, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యంతో మార్పు సాధ్యం

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- నవతెలంగాణ బుక్ హౌజ్ ప్రారంభం



నవతెలంగాణ- వనపర్తి

సాహిత్యానికి సమాజాన్ని మార్చే శక్తి ఉందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నవతెలంగాణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బుక్‌హౌజ్‌ను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ సమాజంలో పత్రికల విలువలు పడిపోతున్న తరుణం లోనూ నవ తెలంగాణ దినపత్రిక ప్రజా సమస్యలను గుర్తించి ప్రతిపక్ష హోదా పోషిస్తుందన్నారు. దినపత్రికగా రాణిస్తూనే పబ్లిషింగ్ హౌస్ ద్వారా పుష్కరకాల ముద్రణ చేపట్టి పాఠకులకు, విద్యావంతులకు జ్ఞానాన్ని అందించడం అభినందనీయమన్నారు. నవతెలంగాణ ముద్రించిన సాహిత్యం పదిమందికి ఉపయోగపడేలా శాయశక్తుల సహకరిస్తానన్నారు. అనంతరం ప్రముఖ రచయిత కే.ఆనందాచారి రచించిన "ప్రజాకవి సుద్దాల హనుమంతు "సమగ్ర సాహిత్యం- జీవితం అనే పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చం దర్, నవ తెలంగాణ జనరల్ మేనేజర్ వాసు, నవ తెలంగాణ ఉమ్మడి జిల్లా ప్రతి నిధి పరిపూర్ణం, వనపర్తి డివిజన్ ఇంచార్జి బాబు, వనపర్తి జిల్లా రిపోర్టర్ రాము, రూరల్ రిపోర్టర్ మన్మోహన్, సత్యం తదితరులు పాల్గొన్నారు.



పది టాపర్లకు బహుమతులు

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల జెడ్పీహెచ్ఎస్‌లో 2023- 2024 పదో తరగతి ఫలితాల్లో స్కూల్ టాపర్లుగా నిలిచిన విద్యార్థులు వినోద్ కుమార్, గౌతమ్, తాహిమీన్‌లకు గ్రామానికి చెందిన దాతలు గురువారం నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు సింధూ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకట రాజయ్య, తంగెడంచు విజయ్‌కుమార్‌రెడ్డి, జుర్రు నరసింహ, అల్వాల్ రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

సంగినేనిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు సంగనమోని వరలక్ష్మి, ఎం.ఉదయ్, సి.దినేష్‌లకు ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, గ్రామ మాజీ సర్పంచ్ మౌలాలి నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు మీసాల మోహన్, గ్రామస్తులు మీసాల కుర్మయ్య గోవుల నాగరాజు, ఉడుత కృష్ణయ్య, పికిలి శేఖర్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిక్షనరీల పంపిణీ

ఉమ్మడి వీపనగండ్ల మండలంలోని వెలగొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంత్రి జూపల్లి అనుచరుడు కొత్త కళ్యాణ్‌రామ్ ఆదేశాల మేరకు మాజీ ఎంపీటీసీ మాధవ్‌గౌడ్ విద్యార్థులకు డిక్షనరీ నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పసుల నాగరాజు, వెంకట కృష్ణారెడ్డి, నాయకంటి రఘునాథ్ శాస్త్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com



మధ్యాహ్న భోజనంలో పాల్గొన్న మంత్రి జూపల్లి

నవతెలంగాణ-పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మాజీ సర్పంచ్ సువర్ణ రామన్ గౌడ్ పిలుపుమేరకు ఎక్సైస్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం మధ్యాహ్న భోజనంలో పాల్గొన్నారు. అనంతరం వారు అక్కడికి వచ్చినటువంటి ప్రజలు, కార్యకర్తలతో మాట్లాడారు. ప్రజలు తమ సమస్యలను వినతిపత్రం రూపంలో మంత్రికి అందించారు. అందులో భాగంగా మంచాలకట్ట, మల్లేశ్వరం గ్రామాలలోని పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత ఉందని ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. అలాగే కొంతమంది రైతులు తమకు రైతులు రుణమాఫీ జరగలేదని ఆ సమస్యను పరిష్కరించమని మంత్రిని కోరగా శుక్రవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్‌తో కలిసి బ్యాంకు మేనేజర్లతో మీటింగ్ ఏర్పాటు చేశామని ప్రతి ఒక రైతుకు రుణమాఫీ ఖచ్చితంగా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్, కొండూరు మాజీ సర్పంచ్ గోపాల్, సీనియర్ నాయకులు కోట్ల సురేందర్, శినిగిరి శంకర్, రవి, కుమార్, డబ్బా గోవిందు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు డి.ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గ్రామ పంచాయ తీ కార్మికుల సమావేశాన్ని మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో మండల సీపీఐ(ఎం) కార్యదర్శి ఎం.దశరథం ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు గత 3నెలల నుండి వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వ హించే కార్మికులు తమ హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, గ్రామ పంచాయ తీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఇంద్రకంటి బాలస్వామి, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య, పంచాయతీ వర్కర్లు మద్దిలేటి, మల్లయ్య, రవి, రాజేందర్, ఎల్లమ్మ, గౌరమ్మ, మైసమ్మ, బాలేశ్వరమ్మ, చెన్నమ్మ పాల్గొన్నారు.

ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ విరాళం



నవతెలంగాణ-అచ్చంపేట

78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పదర మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ విరాళం ఇచ్చారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని, సురక్షిత మైన అందించాలని ఉద్దేశంతో లయన్స్ క్లబ్ సీనియర్ మెంబర్ విసనకరల చంద్ర కుమార్ ఆర్థిక సహాయంతో వాటర్ ప్లాంట్ ఇచ్చినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముక్తాల వెంకటేష్ తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు లయన్స్ క్లబ్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, లింగాచారి, విజయకుమార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డైరీల పంపిణీ

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని నంది వడ్డేమాన్ గ్రామంలో పిలడాల్ఫియా తెలంగాణ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో ఎంపిక చేయబడ్డ పాఠశాలలో ఈ సంవత్సరం విద్యార్థుల్లో సానుకూల దృక్పథం ఏర్పడడానికి క్రమశిక్షణతో సమయపాలన పాటించి మానవీయ విలువలు పర్యావరణ పరిరక్షణ స్వీయ అభివృద్ధి సాధించడం కోసం డైరీల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ గౌడ్ మాట్లాడుతూ ఈ డైరీలలో విద్యార్థులు దినచర్యతో పాటు నచ్చిన అంశాలు ప్రతిరోజు రాసుకొని విద్యతోపాటు సమాజంపై అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ డైరీలో విద్యార్థి ప్రతిరోజు చేయాల్సిన కార్యక్రమాలు, సూక్తులు, ప్రకృతిపై ఆసక్తి కలిగించే అంశాలు ఇమిడి ఉన్నాయన్నారు. ప్రతిరోజు విద్యార్థి దినచర్య రాస్తు దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా మూర్తిమత్వాన్ని తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, యాదగిరి రావు, వెంకట స్వామి, కృష్ణ కుమార్ పాల్గొన్నారు.



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనం

- తప్పిన భారీ ప్రమాదం

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి మండలంలోని మార్చాల గేటు వద్ద భారీ ప్రమాదం తప్పింది. గేటు సమీపంలోని నరేందర్ హోటల్ ఎదురుగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో దిమ్మపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఎగిరి కింద పడింది, ట్రాన్స్‌ఫార్మర్ పక్కన ఉన్న స్థలం పూర్తిగా వేగిపోయింది. ట్రాన్స్‌ఫార్మర్ పక్కన ఫోన్ మాట్లాడుతున్న ఒక వ్యక్తికి దిమ్మె రాయి తగిలి చేయి విరిగిపోయింది. ఉదయం వేళలో అయితే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. దిమ్మెను ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనం డ్రైవర్ వాహనంతో పాటు పరారయ్యారు. వాహనం కోసం విద్యుత్ సిబ్బంది వెతికినప్పటికీ ఎలాంటి ఉపయోగం లభించలేదు. ఈ సంఘటనపై స్థానిక ఏఈ శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డ్రైవర్ నిద్ర మత్తులో వచ్చి ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెను ఢీ కొట్టినట్లు సంఘటనను బట్టి స్పష్టంగా తెలుస్తుందని స్థానికులు తెలిపారు.

పాఠశాలపై మమకారం

- లక్ష 7వేలతో పాఠశాలను అభివృద్ధి చేసిన గ్రామస్తులు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన పుట్టిన ఊరుకు కన్నతల్లిని ఎప్పటికీ మరచిపోకూడదని కన్నతల్లితో సమానమైన సొంత గ్రామంతో అనుబంధం పేగు బంధం లాంటిది. అలాంటి సొంత ఊరిలో ఉన్న పాఠశాలకు గ్రామస్తులు అభివృద్ధికై పాటు పడుతున్నారు. మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు ఏకతాటిపై వచ్చి గ్రామంలో మన పిల్లలు చదివే జడ్పీహెచ్ఎస్ పాఠశాలను అభివృద్ధి చేసుకుంటున్నారు. గ్రామానికి చెందిన కుకుట్ల మల్లేష్, విండో డైరెక్టర్ శ్రీరాములు దాతలతో నిధులను సేకరించి వర్షం పడి కురుస్తున్న పాఠశాల పైకప్పును ఫ్లోరింగ్ చేయించారు. దానితోపాటు పాఠశాలకు పెయింటింగ్ వేయించి పిల్లలకు అర్థమయ్యే విధంగా భరత మాత, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్, గాంధీజీ ఫోటోతో పాటు వివిధ రకాల చిత్రాలను వేయించి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దా రు. దీంతో గ్రామస్తులను ఉపాధ్యాయ బృందం అభినందించి స్వతంత్ర దినోత్సవం సందర్భంగా దాతలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం దాతలు మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత స్థానంలో రాణించేలా నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

జిల్లాను అభివృద్ధి పథంలో ముందుంచాం

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుంచామని ఈ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో ఉందని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వేడుకలు, ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి.చిన్నారెడ్డి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు జిల్లాలోని ముఖ్యులకు, ఉద్యోగస్తులకు, విద్యార్థినీ విద్యార్థులకు, మీడియా ప్రతినిధులకు, ప్రత్యేకించి జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కలెక్టర్ బాదావాత్ సంతోష్ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన వేడుకలలో కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అలాగే విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం రాధా క్రిష్ణ భవన్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ మండల శాఖ అధ్యక్షుడు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల కార్యదర్శి యుగంధర్ రెడ్డి, కోశాధికారి వెంకట శెట్టి, వార్డెన్ చెన్నయ్య, వేణుగోపాల్ ప్రభాకర్, విశ్రాంత ఉద్యోగస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో సుస్మిత ప్రథమ చికిత్స కేంద్రం ముందు గురువారం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు దస్నోజు అరవింద్ చారి, బీసీ సంఘం నాయకులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

వంగూరు : మండలంలోని 27 గ్రామ పంచాయతీలతో పాటు తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా సంఘాలు, బెల్ పాఠశాల, అంబేద్కర్ యువజన సంఘాలు, హాస్టల్స్, కేజీబీవీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మువ్వన్నెల జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో విజయభాస్కర్, ఎస్సై మహేందర్, ప్రజా ప్రతినిధులు పండిత్ రావు, అల్వాల్ రెడ్డి, రమేష్ గౌడ్, గణేష్ రావు, యాదగిరిరావు, సైదులు, హరినాథ్, స్వామి, గఫూర్, షేర్ ఖాన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంతోపాటు పరిసర గ్రామాల్లో గురువారం 78వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రామ్‌లాల్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై, ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల నిర్వాహకులు, ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఆ శాఖల అధికారులు, సింగిల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, మాజీ ఎంపీపీలు, మాజీ వైసీపీలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు,





యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బల్మూరు : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శైలేంద్ర కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి తారాసింగ్, పశువైద్యాధికారి డాక్టర్ అనిల్, స్థానిక గ్రామ పంచాయతీ వద్ద ఎంపీడీవో రాఘవులు, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీఓ దమయంతి, ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నరేందర్ రెడ్డి, కేజీబీవీ వద్ద ఎస్ఓ లలిత, ఎస్సి బాలుర హాస్టల్ వద్ద హెచ్‌డబ్ల్యుఓ పాండు, మహిళా సమాఖ్య వద్ద ఏపీఎం చిట్టెమ్మ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ బాల రాజు, మండలంలోని జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఆశ్రమ పాఠశాలలో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో జయప్రద, సునీత, భాగ్య శ్రీదేవి జెండాలు ఎగరేశారు.

కల్వకుర్తి : స్వాతంత్ర్య దినోత్సవ 78వ వేడుకలు కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి క్యాంపు కార్యాలయంపై జాతీయ జెండాను ఎగరవేశారు. ఇంతకుముందు ప్రభుత్వ ఆస్పత్రి తదితరచోట్ల ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. విద్యుత్ కార్యాలయాలపై ఏడీఈ చంద్రశేఖర్, ఏఈ శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ప్రధాన రహదారిపై ర్యాలీలు నిర్వహించారు. వెలాసిటీ విద్యార్థులు జాతీయ నాయకులు గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వేషధారణతో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ జెకె.మోహన్, ఎంపీడీవో కార్యాలయంపై ఎంపీడీవో లక్ష్మీదేవి, సింగిల్ విండో కార్యాలయంపై ఉపాధ్యక్షులు రాందేవ్ రెడ్డి, మండల రిసోర్స్ కేంద్రంపై ఇంచార్జ్ ఎంఈఓ సత్యనారాయణ శెట్టి, పోలీస్ స్టేషన్ పై ఎస్సై భాస్కర్ రెడ్డి, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంపై ఎంపీడీవో లక్ష్మీదేవి జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు కుల సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగేందర్, ఆయా శాఖల మండల అధికారులు, ఆయా పార్టీల నేతలు, ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ ఆఫీస్, మండల అభివృద్ధి ఆఫీస్, అగ్రికల్చర్ ఆఫీస్, మండల మహిళా సమైక్య, పంచాయతీరాజ్ ఆఫీసు, సింగిల్ విండో ఆఫీస్ ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల రెవిన్యూ ఆఫీసర్ జై శ్రీరాములు, మండల అభివృద్ధి అధికారి జి.కథలప్ప, సింగిల్ విండో చైర్మన్ బాల్‌రాజ్ గౌడ్, డిప్యూటీ డీఈ ఏపీఎం మల్లికార్జున్, ఏపీవో రజిత, ఎంపీఓ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలోని పలు గ్రామాలలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రభాకర్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో కుల, మతాలకతీతంగా పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరు నిర్వహించే కార్యక్రమాలలో స్వతంత్ర్య దినోత్సవం ఒకటన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను త్రివర్ణ పథకాన్ని ఇరవేసి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండీ.యూసుఫ్ అలీ, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై సంతోష్, సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షులు బుడుగు శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయకుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాగేంద్రం, బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ హక్కుల, బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ లత, మహిళా సమైక్య కార్యాలయం ముందు అరుణ జాతీయ జెండాను ఎగరవేశారు.

వెల్దండ : మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ రవి కుమార్, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి, నయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఏవో మంజుల, నాయకులు భూపతి రెడ్డి, మోతిలాల్ నాయక్, పర్వత్ రెడ్డి, రామకృష్ణ, విజేందర్ రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, శేఖర్ ముదిరాజ్, వెంకటయ్య గౌడ్, శంకర్ నాయక్, పోలే రాజు, రామస్వామి, రాజేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, జంగయ్య యాదవ్, పుల్లయ్య, ఎర్ర శీను ముదిరాజ్, ముదిగొండ రమేష్, మల్లేష్, దేవేందర్, రాఘవేందర్ రెడ్డి, ఎండీ.రషీద్ పాల్గొన్నారు.

అడవి బిడ్డలకు ఇంటింటికి తాగునీరు సరఫరా

- ఆర్డబ్ల్యూఎస్ డీఈ హేమలత
- అటవీ ప్రాంతం చెంచు గుడేలలో..

సోలార్ మోటర్లు వినియోగం



నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలోని ఏజెన్సీ పల్లెలకు, చెంచు గుడాలకు, గిరిజన తండాలకు, ఇంటింటికి కుళాయి ద్వారా సరఫరా జరుగుతుందని ఆర్డబ్ల్యూఎస్ డీఈ హేమలత అన్నారు. మిషన్ భగీరథ పథకం ఎంతో ఆర్భాటంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అటవీ ప్రాంతంలోని మల్లాపూర్, ఈగల పెంట, బౌరాపూర్, అప్పాపూర్, అగర్ల పెంట, మేడి మొలకల, పెట్రోల్ చైన్, తదితర చెంచు పెంటలలో నివాసముంటున్న వారికి సోలార్ పంప్ మోటార్ల ద్వారా ఇంటింటికి నీరు సరఫరా చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 114 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 158 ఓహెచ్ఆర్ ట్యాంకులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రతి పల్లెకు పైప్ లైన్ పూర్తి అయిందన్నారు. మార్కెట్లో దొరికే మినరల్ వాటర్ కంటే మిషన్ భగీరథ నీరు సురక్షితమని ప్రజలు గుర్తించాలన్నారు. అత్యున్నత ప్రమాణాలతో నీటి శుద్ధి జరుగుతుందని ప్రతి పల్లెకు ప్రతి గుడికి స్వచ్ఛమైన నీరు అందించడమే మిషన్ భగీరథ ప్రాజెక్ట్ లక్ష్యని గుర్తు చేశారు. రోడ్డు మార్గం లేని చెంచు పెంటలకు సైతం నిరంతరం నీటి సరఫరా పైన పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. లోతట్టు అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న చెంచుల నివాస ఆవాసాలకు సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేసి ఇంటింటికి కులాయి కనెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో చెంచు పెంటలలో చెంచులు వాగులు వంకలు చెలిమ లలో అపరిశుభ్రమైన నీరు తాగి అనారోగ్యాల బారిన పడేవారని, ఎండాకాలంలో నీటి సమస్య మరింత తీవ్రంగా ఉండేదని, బిందెడు నీటి కోసం కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్లేవారని గుర్తు చేశారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి నీటిని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వానికి ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు చెంచు కుటుంబాలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని గుర్తు చేశారు. గత నెలలో ప్రభుత్వం ప్రత్యేకంగా మిషన్ భగీరథ నీరు సరఫరాపై రాష్ట్రవ్యాప్తంగా అధికారుల చేత సర్వే చేయించింది. ప్రజల నుంచి మంచి ఆదరణ వచ్చిందన్నారు.

ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇస్తుంది..



ప్రజా సమస్యల కథనాలకు నవతెలంగాణ ప్రాధాన్యతనిస్తుంది. పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నవతెలంగాణ పత్రిక కృషి చేస్తుంది. నేటి సమాజంలో అవినీతి నిర్మూలనకు పత్రిక ప్రయత్నం చేస్తుంది. ప్రజాధనం దుర్వినియోగంపై ఎప్పటికప్పుడు వార్తలు కథనాలు ప్రచురిస్తూ న్యాయానికి ప్రాణంగా నిలుస్తుంది. ప్రజల హక్కులను తెలియజేస్తూ వారిని జీవితం చేస్తూ విజయవంతంగా 9వసంతాలు పూర్తి చేసుకొని పదో వసంతంలోకి అడుగుపెడుతున్న నవతెలంగాణ పత్రికకు సిబ్బందికి విలేకరులకు శుభాకాంక్షలు.

– ఆర్డబ్ల్యూఎస్ డీఈ హేమలత

స్వయం ఉపాధితో అభివృద్ధి సాధించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్ల రాజేష్ రెడ్డి



నవతెలంగాణ-కందనూలు

యువత స్వయం ఉపాధితో ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేశ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదురుగా తీగల జనార్ధన్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభించిన తిరుమల ఎలక్ట్రికల్స్ ప్లంబింగ్, సానిటరీ షో రూమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం ఉన్నచోటే అనేక రకాల ఉపాధి అవకాశాలను అన్వేషించి మనం ఉపాధి పొందడమే కాకుండా నలుగురికి ఉపాధి కల్పించే వ్యాపారాలను చేయడానికి యువత ముందుకు రావాలన్నారు. ఇలాంటి దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల పరోక్షంగా అనేక మంది ఉపాధి పొందుతారన్నారు. జిల్లా కేంద్రంలో మరిన్ని కొత్త వ్యాపారాలు ఏర్పాటు చేసే విధంగా యువత దృష్టి సారించాలని సూచించారు. ఆయనతోపాటు ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

వైద్య వృత్తి దైవంతో సమానం : ఎమ్మెల్యే



బిజినపల్లి : మానవ మనుగడలో ఎన్ని వృత్తులు ఉన్న వైద్య వృతి మాత్రం దైవంతో సమానమని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ ఆస్పత్రిని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే నిరుపేద రోగుల నుంచి తక్కువ ఫీజుతో ఉత్తమ వైద్య సేవలు అందించి మంచిపేరు సంపాదించుకోవాలని డాక్టర్ శ్రీకాంత్‌కు సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, వెంకటస్వామి, తిరుపతయ్య, బొల్లం ఆంజనేయులు, చంద్రగౌడ్, పులిదండ నగేష్, భగవంత్‌గౌడ్, ముక్తార్, ఈర్ల శ్రీకాంత్, నసీర్, శివయ్య యాదవ్, మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

వెన్నచర్ల పెద్ద చెరువును మినీ వాటర్ ట్యాంక్‌గా మారుస్తాం : మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

వెన్నచర్ల గ్రామంలోని మధ్యచెరువును మినీ ట్యాంకుబండ్‌గా మారుస్తామని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామం మధ్యగుంట వెళ్తున్న 6(ఆర్) లైనింగ్ కెఎల్ఐ నీళ్లు ఇండ్ల మధ్య నుంచి వెళ్తున్నందున ఇబ్బందులకు గురవుతున్నామని నక్కలపల్లి గ్రామస్తులు మాజీ ఎంపీపీ దృష్టికి తేగా. అలాగే వెన్నచర్ల గ్రామ పెద్దచెరువు కట్ట మరమ్మత్తు చేసి మినీ ట్యాంక్‌గా మార్చాలని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఎక్సైస్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి ఆదేశాల మేరకు వీటిని పరిశీలించడానికి ఇరిగేషన్ ఈఈ రవీందర్, డీఈ, ఏఈ, మాజీ ఎంపీపీ పరిశీలించారు. నక్కలపల్లి 6(ఆర్) లైనింగ్ కేఎల్ఐ కాలువ నీళ్ల లికేజి అయి గ్రామం లోపలికి రాకుండా ఉండటం కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అధికారులు సూచించి దాదాపుగా రూ.40లక్షలు పై చిలుకు ఖర్చు అవుతుందన్నారు. త్వరలోనే మరమ్మత్తులు చేపడుతామన్నారు. అలాగే వెన్నచర్ల గ్రామంలో ఉన్న పెద్ద చెరువుని మినీ ట్యాంక్ బ్యాండ్‌గా తయారు చేసేవిధంగా మరమ్మత్తులు చేపట్టాలని, బడ్జెట్ కూడ అంచన వేయాలని మాజీ ఎంపీపీ అధికారులను కోరారు. వీటికి అయ్యే ఖర్చును అంచనాలు వేసి పనులను వెంటనే చేపడతామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. వీరి వెంట మాజీ సింగిల్ విండో మాజీ చైర్మన్ డి.బాలస్వామి, వెన్నచర్ల గ్రామ ఎంపీటీసీ డి.రవికుమార్, గంట్రావ్‌పల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్, నక్కలపల్లి ఉపసర్పంచ్ మేకల మల్లేష్, వెన్నచెర్ల గ్రామ ఉపసర్పంచ్ బీరం భాస్కర్ రెడ్డి, యాపట్ల ఉప సర్పంచ్ మల్లయ్య సీనియర్ వార్డ్ నెంబర్ బైరాముడు, వి.రాంప్రసాద్, కాళ్ళ స్వాములు, బొల్లె ఈశ్వరయ్య, కొత్త రవీందర్ రెడ్డి, చింతకుంట శ్రీనివాస్, గోరెంట్ల సుధాకర్, స్వామి రెడ్డి, జి.ఎల్లయ్య, జి.బిచ్చులు, ఎం.శంకర్, ఇరుగదిండ్ల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి తహసీల్దార్‌కు ఉత్తమ సేవ అవార్డు..



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి మండల తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఇబ్రహీంకు ఉత్తమ సేవా అవార్డు లభించింది. జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయనకు ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అనుకున్నారు.

ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ శివకుమార్



నవతెలంగాణ-బిజినేపల్లి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఆరోగ్య సేవలు రోగులకు అందించిన బిజినపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఎం.శివకుమార్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అవార్డును రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి చేతుల మీదుగా గురువారం అందుకున్నారు.

సీనియర్ అసిస్టెంట్ తుమ్మల రేవంత్ రెడ్డికి ఉత్తమ సేవా అవార్డు



నవతెలంగాణ-వెల్దండ

మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న తుమ్మల రేవంత్ రెడ్డి ఉత్తమ సేవలు అందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా అవార్డును స్వతంత్ర్య వేడుకలలో ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, కలెక్టర్ బాధావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

ఢిల్లీ ఎర్రకోటలో ఉత్తమ అంగన్వాడీ హెల్పర్



నవతెలంగాణ-ఉప్పునుంతల

బల్మూరు ప్రాజెక్ట్ ఉప్పునుంతల సెక్టార్ ఉప్పునుంతల గ్రామ ఒకటోవ అంగన్వాడీ సెంటర్‌లో హెల్పర్‌గా పనిచేస్తున్న బి.నిర్మల 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీ ఎర్రకోటలో ఉత్తమ అంగన్వాడీ హెల్పర్గా మినిస్టర్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ డెవలప్‌మెంట్ కేంద్ర మంత్రి సావిత్రి ఠాకూర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఢిల్లీలో ప్రముఖుల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలు ఆమెను అభినందించారు.

విద్యార్థులకు క్రీడలు



నవతెలంగాణ-కొల్లాపూర్

కోరమండల్ మన గ్రోమోర్ వారి ఆధ్వర్యంలో బీసీ గురుకుల పాఠశాల గురువారం విద్యాలయంలో విద్యార్థులకు బుధవారం జంపింగ్ గేమ్ మ్యూజికల్ చైర్స్ ఆటల పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. టెన్త్‌క్లాస్ మెరిట్ సాధించిన విద్యార్థులకు డిక్షనరీలు పేద విద్యార్థులకు ఫ్యాట్స్, క్యాలెండర్సు, బుక్స్, గోడ గడియారం అందించారు. కోరమండల్ మన గ్రోమోర్ మేనేజర్ శివను ఉపాధ్యాయులు స్కూలుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. తప్పకుండా సంస్థ ద్వారా అందించే విధంగా సహాయ సహకారాలు అందించే విధంగా మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మన గ్రూప్ వన్ ఏరియా కంట్రోలర్ వై.రమేష్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు..
పూర్వ విద్యార్థుల చేయూత

- రూ. 40 వేలు విలువ చేసే మైక్ సెట్ వితరణ



నవ తెలంగాణ - నర్వ

నర్వ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు తమవంతు చేయూతనందించాలనే ఉద్దేశంతో మైక్ సెట్ వితరణ చేశారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన ఎస్ఎస్‌సీ 2001- 2002 బ్యాచ్ విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో రూ. 40 వేల విలువజేసే మైక్‌సెట్‌ను పాఠ శాలకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నర్వ జీ.హెచ్. ఎం. రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో జరిగే వివిధ కార్యక్ర మాలలో ఉపయోగించేందుకు వీలుగా మైక్‌సెట్ కావాలని అభ్యర్థించిన వెంటనే స్పందించడం చాలా సంతోషకరం అన్నారు. అడిగిన వెంటనే సహ కరించిన పూర్వ విద్యార్థులకు ఆయన పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్య త్తులో సైన్స్ ల్యాబ్ మెటీరియల్, లైబ్రరీకి సంబంధించిన మెటీరియల్ కోసం సహాయ, సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థి చంద్రవదన్ తెలి పారు. పాఠశాల అభ్యున్నతికి సహకరిస్తున్న పూర్వ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు మధుసూదన్, మన్యం, రఘు, ప్రకాష్, శ్రీశైలం, రాజు, మురళి ప్రసాద్, శ్రీనివాసులు, మల్లేష్, విజయ్ కుమార్,స్వరూప, పూర్వ విద్యార్థులు ఆర్ అయ్య న్న, చంద్రవదన్, విజయసింహ రెడ్డి,శ్రీనివాసులు గౌడ్, దివాకర్, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్,ఆంజనేయులు, కృష్ణమ్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు స్కూటీల పంపిణీ



నవ తెలంగాణ - మక్తల్

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులకు మహిళా శిశు సంక్షేమ శాఖ నిధులతో మంజూరైన త్రీ వీలర్ స్కూటీలను మక్తల్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే శ్రీహరి అందజేశారు. పాతర్చేడ్ గ్రామానికి చెందిన కురువ వెంకటమ్మ, మక్తల్ కు చెందిన స్వాతి, మాగనూరుకు చెందిన మహాదేవమ్మ, అనుగొండ గ్రామానికి చెందిన నరసమ్మ పలువురు దివ్యాంగులకు రూ. ఒక లక్ష 30 వేల విలువచేసే మూడు చక్రాల స్కూటీ, నగదు చెక్కులను అందజేశారు.

బదిలీపై వెళ్లిన సిబ్బందికి సన్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

ఇటీవలి సాధారణ బదిలీలలో భాగంగా వేరువేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బదిలీపై వెళ్లిన సిబ్బందికి గురువారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా బదిలీపై వెళ్లిన పర్యవేక్షకురాలు మణిమాల , ఈసీ మంజుల ఆరోగ్య కార్యకర్త నఫీ సునీసా బేగం సీనియర్ అసిస్టెంట్ మల్లేష్ ఆఫీస్ సబార్డినేటర్ అలాగే కోవిడ్ ఎల్ డీ బాల్ రాజ్ సిబ్బందికి వైద్యులు, వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవానీ, ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ , నూతనంగా కొల్లూర్ ఉప కేంద్రానికి వచ్చిన ఎమ్ ఎల్ హెచ్‌పీ.నర్సింగమ్మ ఎమ్ ఎల్ హెచ్ పీ శ్రీలత , పర్యవే క్షకులు నరసింహులు , ఫార్మసిస్టు శ్రీనివాస్, నర్సింగ్ ఆఫీసర్స్ రాజశ్రీ, భాను ప్రియ ఆరోగ్య కార్యక ర్తలు శైలజ, సుజాత, మహేశ్వరి, కవిత, శారద ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

నవ తెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని గురువారం అధికారుల సమాచారం వరకు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఆరు యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఎగువ ప్రాంతం నుంచి 35 వేల క్యూసెక్కుల నీరు జూరాలకు వచ్చి చేరుతోంది. ఈ సందర్భంగా జూరాలలో ఆరు యూనిట్ ద్వారా 37వేల514 క్యూసెక్కుల నీటిని జల విద్యుత్ కేంద్రం ద్వారా శ్రీశైలం జలాశంలోనికి వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు . ఈ సందర్భంగా జూరాల నీటిమట్టం 318. 516 నీటిమట్టం ఉన్నట్టు అధికారులు తెలిపారు. అదే తరుణంలో నెట్టెంపాడుకు 750 , కోయిల సాగర్ కు 630, పెదమ కాలువకు 920 , కుడికాలువకు 742 , పానెల్ కాలువకు 500, బీమా టు 750లు, కాలువల ద్వారా వదులుతున్నారు. మొత్తం మీద జూరాల ప్రాజెక్టు నుంచి దిగువ ప్రాంతాలకు 41 వేల 500 క్యూసెక్కుల నీటిని దిగు ప్రాంతానికి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు.

ఆలయాలను దర్శించుకున్న జిల్లా జడ్జీ



నవతెలంగాణ - అలంపూర్

అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను జిల్లా జడ్జి కుశ గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్య నిర్వాహణాధికారి పురేందర్ కుమార్, అర్చకులు సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. వీరి వెంట జూనియర్ సివిల్ జడ్జీ కమలాపురం కవిత ఉన్నారు.

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ - ధరూరు

ఉమ్మడి ధరూర్ మండలంలోని ఇర్కిచేడు తండాకు చెందిన గ్రామస్తులు గురువారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఇర్కిచేడు తండాకు సంబంధించిన స్మశాన వాటిక విషయంలో ఓ వ్యక్తి కబ్జా చేశారంటూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఇర్కిచేడు తండా వాసులపై ఎస్సై అనుచిత వ్యాఖ్యాలు చేశారని, ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగిన ఇర్కిచేడు తండా వాసులు కోరారు.

విద్యార్థులకు బస్‌పాస్‌లు



నవ తెలంగాణ - నర్వ

మండలంలోని పాతర్చేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉచిత ఆర్టీసీ బస్‌పాసులను రాయికోడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అంద జేశారు. ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు సర్వీసును అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా బాయ్స్‌కు కూడా ఏడాది పాటు ఉచితంగా ప్రయాణించే విధంగా వీలు కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తల కొంత డబ్బును షేర్ చేసుకొని ప్రభుత్వానికి చెల్లించి ఉచితంగా విద్యార్థులకు బస్‌పాస్‌లను అందించినట్లు నాయకులు మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జబ్బార్, తాయప్ప, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జెండా పండుగ


నారాయణపేటలో..



నారాయణపేటలో..

నవ తెలంగాణ - నారాయణపేట

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నారా యణపేట జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహి ంచారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టరేట్ ఆవర ణలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్లు మ యాంక్ మిత్తల్, అశోక్ కుమార్, శిక్షణ కలెక్టర్ గరిమా నరుల తో కలిసి మహనీయుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెం డాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ అధికా రులు, ఉద్యోగులు, సిబ్బంది తో పాటు జిల్లా ప్రజలకు కలెక్టర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలి పారు. పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలను పంపిణీ చేశారు. అంతకుముందు కలెక్టర్ స్థానిక జిల్లా ప్రజా పరి షత్ కార్యాల యంలోనూ జాతీయ జెండాను ఆవిష్క రించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సర్వతో ముఖాభివృద్ధికి కంకణ బద్దులు కావాలి..

నారాయణపేట జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి మన మంతా కంకణ బద్దులు కావాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ఆర్.గుర్నాథ్ రెడ్డి పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదా నంలో ఏర్పాటుచేసిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్, శిక్షణ కలెక్టర్ గరిమా నరులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా పోలీసుల గౌరవ వంద నాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గుర్నాథ్ రెడ్డి మాట్లా డుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయ కత్వంలో తెలంగాణ హరిత తెలంగాణ, స్వచ్ఛ తెలంగాణ, జల సిరుల తెలంగాణ వైపు ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు,కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తోందని తెలిపారు. బంగారు తెలంగాణ నిర్మా ణం దిశగా బలమైన అడుగులు వేస్తున్నామని, తెలంగాణకు ఉజ్వల భవిష్యత్తు ఉండే విధంగా ప్రవేశపెట్టిన ప్రణాళికలను అమలు చేస్తున్నామన్నారు. జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి పురంకిత మవ్వాలని విజ్ఞప్తి చేస్తూ ప్రగతి బాటలో ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరుతూ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే, కలెక్టర్,ఎస్పీ, అదనపు కలెక్టర్లతో కలిసి పరేడ్ మైదానంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, షీ టీం, ఆయుధ ప్రదర్శన, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, చేనేత జౌళి శాఖ, విద్యుత్ శాఖ, ఇంటింటా ఇన్నోవేషన్, ఉద్యానవన పట్టు పరిశ్రమల శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శి ంచిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ముందుగా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక సారథి కళాకారులు పాడిన జానపదగేయం అలరించింది. అలాగే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు దేశభక్తిని పెంపొందించే పిరమిడ్స్ ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు చేసిన ఏ హై కదం కదంపర్ దేశభక్తి నృత్యం ముచ్చట గొలిపింది. స్థానిక రవితేజ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు చేసిన గురు బ్రహ్మ గురు విష్ణు నృత్యం అందరిని మంత్రముగ్ధుల్ని చేసింది. అలాగే సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు చేసిన దేశభక్తి రీమిక్స్ గేయ నృత్యం చూడ ముచ్చటగా నిలిచింది. వీరితో పాటు గ్రౌండ్ ఉన్నత పాఠశాల విద్యార్థుల జలియన్ వాలాభాగ్ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ప్రభుత్వ శాఖలలో తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికా రులు, ఉద్యోగులు, సిబ్బందికి అతిథిలు ఉత్తమ సేవా పురస్కారాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, ఆర్డీఓ మధుమోహన్, అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాం కిషన్, కలెక్టరేట్ ఏవో జయసుధ, డీపీఆర్ఓ ఎం.ఏ. రషీద్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె. సౌభాగ్య లక్ష్మి, జిల్లా జిల్లాలోని సీఐలు, తహసీల్దారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, పుర ప్రము ఖులు, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే..

78వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పుష్కరించుకొని గురువారం డీసీసీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర పోలీస్ వేర్ హౌజింగ్ చైర్మన్, జి.గురునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ, డా బీ. ఆర్.అంబేద్కర్, చిత్రపటాలకు మాజీ డీసీసీ అధ్యక్షులు పూలమాలలు వేసి నివాళుర్పించారు. డా.చిట్టెం.పర్ణికరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితం కారణంగా స్వేచ్ఛగా ఉన్నామన్నారు.

జిల్లా కోర్టులో ..

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయస్థానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘన ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ సాయుధ పోలీసులతో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మువ్వన్నెల జెండాను కోర్టు , బార్ అసోసియేషన్ ప్రాంగణంలో ఎగురవేశారు. స్కూల్ విద్యార్థులు , పోలీస్ అధికారులు, సాయుధ పోలీసులు, అడ్వకేట్స్ , కోర్టు సిబ్బంది జాతీయ జెండాకు గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి జాతీయ స్వాత ంత్ర్యం పొందిన వార్షికోత్సవాన్ని మనం అనుభవిస్తున్నామని అన్నారు. వీరిని మృతజీవులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జీ జీ.శ్రీనివాస్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ జాకీయ సుల్తానా, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ దామోదర్ గౌడ్, సీనియర్ న్యాయ మూర్తి నాగురావు, సీనియర్ అడ్వకేట్లు, జూనియర్ అడ్వకేట్లు, పోలీస్ అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్ , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ , పోలీస్ స్టేషన్ , గ్రామ పంచాయతీ భవనం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, ఎస్సీ హాస్టల్ , పాఠశాలలో జాతీ య జెండాను ఆయా శాఖల అధికారులు , ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి దేశ భక్తి స్వాతంత్రంలో పోరాడిన వారి చరిత్రలను విద్యార్థులకు వివరించారు. ఆయా కార్యక్ర మాలలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది , పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌వైజర్ గీతకు ఉత్తమ అవార్డు ..

ఐసీడీఎస్‌లో ఊట్కూర్ మండలంలో సూపర్‌వైజర్ గా పనిచేస్తున్న గీతకు ఉత్తమ ఉద్యోగి అవార్డును కలెక్టర్ ,నారాయణపేట నియోజవర్గ శాసనసభ్యులు, ఎస్పీ చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం పట్ల తోటి ఉద్యోగులు, ఊట్కూ ర్ గ్రామస్తులు, కుటుంబ సభ్యులు , ప్రజలు హర్ష వ్యక్తం చేశారు.

నవ తెలంగాణ - నర్వ

నర్వ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండ లంలోని ప్రజలు పరస్పరం శు భాకాంక్షలు తెలుపుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు. అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మల్లారెడ్డి, పీఏసీఎస్‌లో చైర్మన్ శ్రీనివాసరెడ్డి,పోలీస్ స్టేషన్లో ఎస్సై కురుమయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు రామకృష్ణ, ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం వేణుగోపాల్ రెడ్డి, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ అధికారులు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక అధికారులు, ప్రైవేటు పాఠశాలలు ప్రతిభ హై స్కూల్ వద్ద కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి, ఎస్ వీ ఎం వద్ద సత్య నారాయణలు జెండాను ఎగురవేశారు. పాఠశాలలో చిన్నారులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి మిఠాయి పంచారు.

అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో..

మండలంలోని రాయికోడు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం గ్రామ అధ్యక్షులు మల్లం కోటి శంకర్ అధ్యక్షతన గ్రామ పెద్దలు, యువకులు, అంబేద్కర్ యూత్ సహకారంతో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూజ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయగీతం, వందే మాతరం ఆలపించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆంజనేయులు గౌడ్,కేఎస్ స్వామి, ఎం. నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ సుశీల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ తాయప్ప గౌడ్, మల్లేష్ యాదవ్, ఎం. సత్య రెడ్డి, అబ్దుల్ ఘని, జబ్బార్, ఎస్ వెంకటేష్‌పీ. ఆనంద్, బుడ్డ ఎల్లప్ప, చిన్న మాసన్న డ్రైవర్ చెన్నప్ప, నౌసు వెంకటయ్య ఏసేపు, యువకులు జీ. భీమేష్, కే అశోక్, రామాంజనేయులు, షఫియోద్దీన్, శివశంకర్, రమేష్, నారి, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - మరికల్

మండలకేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జమీల్ జెండా ఆవిష్కరించారు. వివిధ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యోధుల వేశాధారణలు ధరించి దేశభక్తి గీతాలు పాడుతూ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సై మురళి, విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులను అందజేశారు.

నవ తెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీహరి పాల్గొన్నారు. మొదట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. నియోజకవర్గ ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.


నారాయణపేటలో..


మక్తల్‌లో..


మరికల్‌లో..


నర్వలో..



ఊట్కూర్‌లో..


ఊట్కూర్‌లో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

రేపు ఐకేపీ, వీఓఏల జిల్లా సదస్సు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాలలో ఈ నెల 17న (శనివారం) నిర్వహించనున్న ఐకేపీ, వీఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా సదస్సు జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు డ్యామ్ అంజి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సదస్సుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమ, అధ్యక్షులు రాజకుమారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేష్, రాష్ట్ర కోశాధికారి సుమలత హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న వీఓఏలు తప్పకుండా హాజరుకావాలని కోరారు. జిల్లాలోని వీఓఏల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు తదితర సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు.

వీఓఏల డిమాండ్లు ..

కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని, వీఓఏల పట్ల గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలి. వీఓఏలకు అన్నీ సౌకర్యాలు కల్పించాలి. వీఓఏలను రెగ్యులర్ చేయాలి. హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. అకాల మరణం చెందిన వీఓఏల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలనే తదితర సమస్యల పరిష్కారానికి ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ ఐకేపీ వీవో ఏ సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, ఐకేపీ వీవో ఏల ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సంఘాల తిమ్మప్ప, తిరుమల్ కుమార్ , జిల్లా నాయకులు లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ జెడ్పీటీసీ జన్మదినం



నవతెలంగాణ - గట్టు

మండల మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అలంపూర్ ఎమ్మెల్యే విజ యుడు, పార్టీ సీనియర్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో నాగర్‌దొడ్డి వెంకట్రాములు, కిషోర్ , ఇంతియాజ్, మాజీ సింగల్ విం డో చైర్మన్ అంగడి బసవరాజ్, కురవ ప్రేమలత పల్లయ్య, మద్దెల బండ శేఖర్ నాయుడు, రాము, గార్లపాడు మాజీ సర్పంచ్ పరుశరాముడు, తిమ్మప్ప, జగ దీష్, రాయపురం వీరేష్, టవర్ ముక్బాల్, తిరుమలేష్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ



నవతెలంగాణ - గట్టు

నియోజకవర్గంలోని గట్టు మండలం తప్పెట్ల మోర్సు, మాచర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తన స్వంత ఖర్చులతో పాఠశాలకు మైక్‌సెట్, బ్యాండ్ డ్రమ్స్ సెట్ ను పాఠశాలకు అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ఆమెను శాలు వాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాసు శ్యామల మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని, ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎదిగి మన మండలంకు పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాలకు తనవంతు సహాయ, సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. అంతకుముందు ప్రభుత్వ పాఠ శాల విద్యార్థులకు డైరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గార్లపాడు మాజీ సర్పంచ్ పరుశరాముడు, తిమ్మప్ప, మాజీ సర్పంచ్ సామేలు, గద్వాల్ తిమ్మప్ప, బాసు గోపాల్, తప్పెట్ల మోర్సు మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, హనుమంతు, కురువ.నాయుడు, శాంతప్ప, దళిత బంధు రాజు, బండారి శాంతప్ప, దోర్నాల వీరేష్ నల్లగట్టు రాము, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

78ఏళ్ల స్వాతంత్ర్య ఫలాలు ..
పెట్టుబడిదారుల కోసమేనా..?

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆంగ్లేయులతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు.. ఉద్యమాలతో వచ్చిన ఉపాధి హక్కులు.. ఉద్యోగ భద్రత.. కార్మిక హక్కులు లేకుండా చేస్తు న్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ ఆంజనేయులు విమర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పెద ప్రజలు, కష్టజీవుల భద్రత హక్కులకై పోరాటాలకు సమాయత్తం కావాలన్నారు. పజలపై విచ్చల విడిగా పన్నుల విధానం విరమిం చాలని, 78వ దేశ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా భారత కమ్యునిస్టు పార్టీ సీపీఐ పార్టీ జిల్లా కార్యాలయం, లారీ హమాలీ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో, ట్రాన్స్‌పోర్ట్ హమాలీ యూనియన్ బాల్ భవన్ గద్వాల పట్టణంలో మువ్వన్నెల జెండాను సీపీఐ గద్వాల జిల్లా కార్యదర్శి ఎగురవేసి సబ్బండ వర్గాలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి వీర మరణం పొందిన అమరులను గుర్తు చేసుకొని వారికి విప్లవ జోహార్లు అర్పించారు. బ్రిటిష్ తెల్ల దొరలతో పోరా టాలు చేసి ఆనాడు కార్మిక హక్కులు చట్టాలు అమలు చేసుకోవడం జరిగిందని, కాని మన పాలకులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరించి వేయడానికి 44 కార్మిక చట్టాలను కేవలం నాలుగు కోడులుగా కుదించి కార్మికులు, ఉద్యోగులను బానిసలుగా తయారు చేయాలని ఒక ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంపన్న వర్గాలకు పారిశ్రామికా బడా, పెట్టుబడిదారులకు ఊడిగం చేయడానికి కార్మికులను ఉద్యోగులను కార్మిక చట్టాలను హరించి వేసి బలి పశువులను చేయాలని చూస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్మికులు, ఉద్యోగులు ఐక్య పోరాటాలకు ఉద్యోగ భద్రత , ఉపాధి హక్కుల కార్మిక చట్టాల రక్షణకు ఉద్యమించడానికి ప్రతిజ్ఞ చేయాలని కదారి సునీల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కాసీం, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ప్రవీణ్, బైక్ రిక్షా కార్మి కులు ప్రభుదాస్, తిమ్మప్ప, దర్మన్నమెడికల్ యూనియన్ నాయకులు పర్వ, మతీన్, హమాలీ యూనియన్ నాయకులు మస్తాన్, వెంకట్రాముడులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో అందుబాటులో ఎరువులు



నవతెలంగాణ - అలంపూర్

రైతులకు అవసరమయ్యే ఎరువులు అలంపూర్ పీఏసీఎస్‌లో సిద్ధంగా ఉన్నాయని పీఏసీఎస్ అధ్యక్షులు మోహన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమయ్యే ఎరువులను చౌక ధరకు అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని అలంపూర్ పీఏసీఎస్ పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూరియా బస్తా రూ. 266 రూపాయలకు, డీ ఏ పీ రూ. 1350 రూపా యలకు, 20-20-0-13(చిన్న గ్రోమోర్)11 వందల 30 రూపాయలకు, 28-28(పెద్ద గ్రోమోర్) 16 వందల 75 రూపాయలకు, 20-20-0-13(ఫ్యాక్ట్) 11 వందల 35 రూపాయలకు,20-20-0-13(స్పిక్) 11 వందల 30 రూపాయలకు అందిస్తున్నామని తెలిపారు. బయటి మార్కెట్లో కంటే పీఏసీఎస్‌లో తక్కువ ధరలకు ఎరువులు అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రెపరెపలాడిన..మువ్వన్నెల జెండా

- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు ఏ.పీజితేందర్‌రెడ్డి
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ జిల్లా వ్యాప్తంగా పంద్రాగస్టు వేడుకలను జిల్లా ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో గురు వారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పండుగ వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కొనసాగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చే సింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహా దారు (క్రీడా వ్యవహారాలు) ఏ.పీ జితేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీక రించారు. అనంతరం పుర ప్రముఖులు, అధికార, అనధికారులను కలిసి స్వాతం త్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన ప్రగతిని ప్రజలను ద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు ందని, ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయ హస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందని అన్నారు. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఆడపడుచులకు , ట్రన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, జోగుళాంబ గద్వాల జిల్లాలో ఇప్పటివరకూ 86 లక్షల 32వేల 171 మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యానికి రూ.30కోట్ల 68లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం లో భాగంగా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా, రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వైద్య పరిమితి పెంచడం వల్ల జోగుళాంబ గద్వాల జిల్లాలో 3,830 మంది పేదలు చికిత్సలు పొందగలిగారని అన్నారు. నిరుపేదలైన ప్రతి ఒక్కరికీ సొంత ఇంటికల నిజం చేయాలని ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని రాష్ట్ర ప్రభు త్వం అమలుపరుస్తోందని, ఈ పథకం క్రింద 4 లక్షల 50 వేల గృహాలు నిర్మా ణాలకు గాను, ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగు తుందన్నారు. మహాలక్ష్మి పథకం కింద కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమం చేపడుతోందని, దీని వల్ల జిల్లాలో 87,751 మందికి లబ్ధిచేకూరుతోందని, ఇప్పటివరకూ 48,683 మంది వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందని, దీనికి గాను ప్రభుత్వం రూ. 1 కోటి 29 లక్షల 72 వేల సబ్సిడీ అందించబడుతోందని అన్నారు. గృహజ్యోతి కార్య క్రమం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తుందని, జిల్లాలో ఇప్పటి వరకూ 1 లక్ష 40 వేల 440 జీరో బి ల్లులు జారీ చేయబడ్డాయని మొత్తం 76,358 కుటుంబాలకు లబ్ధిచేకూరు తోందని , ఈ పథకం కింద ఇప్పటి వరకూ ప్రభుత్వం 3కోట్ల 67లక్షల 68వేల రూపాయలను సబ్సిడీ అందజేసిందని అన్నారు. దేశంలో ఎన్నడూ జరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 41,638 మంది రైతన్నలకు రూ.318కోట్ల 83లక్షల రుణమాఫీ జరిగిందని అన్నారు. అనంతరం బాల భవన్ విద్యార్థులచే దేశ భక్తి నృత్యం, పంజాబీ నృత్యాన్ని పలువురునీ అలరించింది. కే.జీ.బీ.వీ బాలికల ఉండవల్లి విద్యార్థులచే పిరమిడ్స్ ప్రదర్శన, ఎస్. ఆర్ విద్యానికేతన్ విద్యార్థులచే నృత్యం, మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన, కే.జీ.బీ.వీ బాలికల గద్వాల విద్యార్థులు చెట్ల ప్రాముఖ్యత తెలియజేస్తూ నృత్యాలతో అలరించారు. దేశభక్తి ఉట్టిపడేలా ప్రగతి విద్యాలయం విద్యార్థులు నృత్యాన్ని ప్రదర్శించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికలాంగులకు ఎలెక్ట్రానిక్ ట్రై సైకిల్స్ మూడు , ట్రై సైకిల్స్ తొమ్మిది అందజేశారు.

ఐడీఓసీలో పథకావిష్కరణ ..

అంతకుముందు కలెక్టర్ బీ.ఎం. సంతోష్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర సమర యోధులకు ఘనంగా నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, కలెక్టర్ బీ.ఎం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివా సరావు , గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు నర్సింగ రావు, శ్రీనివాస రావు, ఆర్.డీ.ఓ రామ్‌చందర్, ఏ. ఓ. వీర భద్రప్ప, అడిషనల్ ఎస్పీ గుణ శేఖర్ , వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెంగాణ - గట్టు

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం హై ఐకేపీ, గురుకుల పాఠశాల కేజీవీబీ , పోలీస్ స్టేషన్ , సింగల్ విండో కార్యాలయం ,విద్యుత్ సబ్‌స్టేషన్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , పంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ పాఠశాలలతో పాటు మండలం లోని అన్ని గ్రామాలలో పాఠశాలలు , పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ పాఠశాలలోని 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగుం వేశారు. ఎంపీడీవో కార్యాలయంలోని మండల స్పెషల్ ఆఫీసర్ ప్రియాంక తహ సీల్దార్ కార్యాలయం దగ్గర తహసీల్దార్ సరితా రాణి , ఐకేపీ కార్యాలయం దగ్గర మహిళా సంఘం అధ్యక్షురాలు, పంచాయతీ కార్యాలయం దగ్గర పంచా యతీ కార్యద ర్శులు ఎగరవేశారు.కార్యక్రమంలోని అధికారులు , ఉపా ధ్యా యులు, విద్యార్థులు,గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

జాతీయనాయకుల వేషధారణల్లో విద్యార్థులు

గట్టు మండలంలోని మాచర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో దర్శనమిచ్చారు. బీఆర్ అంబేద్కర్ , మహాత్మా గాంధీ , సుభాష్ చంద్రబోస్ , రుద్రమదేవి,చంద్రశేఖర్ ఆజాద్ , భగత్ సింగ్ వేషధారణలో చిన్నారులు వేశారు.

నవతెలంగాణ - అలంపూర్

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అలంపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అలంపూర్ జూనియర్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జీ కమలాపురం కవిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోర్టులో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో జిల్లా జడ్జి కుశ పాల్గొన్నారు. తహసీల్దార్ మంజుల, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెం డాను ఆవిష్కరించారు. అలంపూర్ మాంటిస్సోరి పాఠ శాలలో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ఆహ్లాదకరంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు వద్ద సీనియర్ న్యాయవాదులు నారా యణరెడ్డి, ఈదుర్ సాబ్, శాంతిమల్లప్ప లను శాలువ పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మలిపెద్ది సురేష్ కుమార్, ఏజీపీ మధు, న్యాయవాదులు యాకూబ్, తిమ్మారెడ్డి, జీ. శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, నాగరాజు యాదవ్, రాజేశ్వరి, ఆంజనేయులు, నరసింహులు, కిషన్ రావు, గజేందర్ గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఇటిక్యాల

మండలంలోని ఎర్రవల్లి చౌరస్తాలో శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల నందు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర కోసం ఎందరో మహానుభావులు తమ కష్టనష్టాల కోర్చి స్వాతంత్ర్యాన్ని సాధించారని, నేటికీ భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర మహోన్నత అధ్యాయంగా అందరిచేత కొనియాడబడుతోందన్నారు. అంతటి గొప్ప చరిత్ర ఉన్న దేశ స్వాతంత్ర్యం, స్వాతం త్ర్యమనే కల నిజమైన వేళ ఆగస్టు 15వ తేదీని తలచుకుంటే భారతీ యులందరికీ దేశభక్తి ఉప్పొంగుతుందన్నారు. ప్రతి ఒక్కరి మనసులో ఉద్వేగం వచ్చేస్తుందని, ఈ పంద్రాగస్టు పండుగను హిందూ, ముస్లిం, క్రిస్టియన్, జైను, సిక్కులనే తేడా లేకుండా ప్రతి ఒక్కరీ నోట జైహింద్ అనే నినాదం మార్మోగు తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు, మె డల్స్ అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్క రించుకొని విద్యార్థులు చేసిన నృత్యాలు, విన్యాసాలు అంద రినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు మధులిక రెడ్డి ,ప్రిన్సిపాల్ నందిని కేని , ఉపాధ్యాయులు, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

మండల కేంద్రంలోని డియర్ శక్తి కాంప్లెక్స్ ఆఫీస్‌లో 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సీనియర్ నాయ కులు ఆర్ శ్రీధర్ జెండాను ఆవిష్క రించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం మహనీ యుల ప్రాణ త్యాగాల కృషిని కొనియాడారు.

ఎంపీ మల్లురవిని కలిసిన ..
ధరూరు జిల్లా , మండల నాయకులు

జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధరూర్ మండలానికి చెందిన జిల్లా నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి , రమ్య ఇండస్ట్రీస్ అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి స్వతంత్ర దినోత్సవం సందర్భంగా తమ నివాసంలో పార్లమెంట్ సభ్యుడు మల్లు రవికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శుభా కాంక్షలు తెలిపారు. ఆ తర్వాత తేనెటీ విందు స్వీకరించారు. వీరి వెంట ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ , గట్టు కృష్ణమూర్తి , షఫీ , ర్యాలంపాడు నరేందర్ రెడ్డి, ఇస్సాకు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..



జోగులాంబ గద్వాలలో..



జోగులాంబ గద్వాలలో..



అలంపూర్‌లో..



జోగులాంబ గద్వాలలో..



ధరూర్‌లో..



గట్టులో..



ఇటిక్యాలలో..



గట్టులో..

నవతెలంగాణ 6
నాగర్‌కర్నూల్
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com



పేదలకు డబల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వాలి : సీపీఐ

నవతెలంగాణ-తాడూరు

రైతు భరోసా నిరుపేదలందరికీ డబల్ బెడ్‌రూమ్ ఇల్లు సెప్టెంబర్ నెలలో ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండల కేంద్రంలో నూతన గ్రామ పంచాయతీ ప్రక్కన గురువారం సీపీఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం.బాల నరసింహ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇంత వరకు రైతు భరోసా ఇవ్వలేదు, రైతు భరోసా సెప్టెంబర్ నెలలో ఇచ్చి రైతులను ఆదుకోవాలని, ఇటీవల కాలంలో కురిసిన వానలకు మట్టి మిద్దెలు కూలిపోవడం జరిగింది, కొంత ప్రాణ నష్టం కూడా జరిగింది, నిరుపేదలు ఇల్లు కట్టుకోలేక మంటి ఇంట్లో గుడిసెలలో జీవిస్తున్నందువలన ప్రభుత్వం తక్షణ సహాయం కింద డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపేదలకు ఇచ్చినటువంటి హామీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని జాగా లేని వారికి జాగా ఇప్పించి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అదేవిధంగా స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మాణం కోసం ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. రైతులను, నిరుపేదలను, ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ధరణి సమస్యలు త్వరగా పరిష్కరించా న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్, మారేడు శివశంకర్, తాడూరు మండల కార్యదర్శి ఎండీ.కుతుబ్ దిన్, మండల నాయకులు పెద్ద కుర్మయ్య, గుంత కోడూరు డిప్యూటీ సర్పంచి చంద్రయ్య గౌడ్, వెంకటస్వామి, కే.శ్రీనివాసులు, కొండన్న గౌడు, ధర్మయ్య, జంపయ్య ఏకాంబరం గౌడు, నిరంజన్ గౌడ్ పాల్గొన్నారు.

రైతు రుణం తీర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



నవతెలంగాణ-ఉప్పునుంతల

అన్నదాతలకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీని మాఫీ చేస్తామని నాడు ఎన్నికల హామీలో మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల పంట రుణమాఫీ పూర్తి చేసి మాట నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డిలు అన్నారు. ఆగస్టు 15 వరకు పూర్తి రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఖమ్మం జిల్లా వైరాలో మూడవ విడత రైతు రుణమాఫీ సందర్భంగా మండల కేంద్రంలో పోచమ్మ చౌరస్తాలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి రైతులు, నేతలు సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్పీఎస్సీ మాజీ చైర్మన్ మద్దు నరేందర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు మడ్డి తిరుపతయ్య గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శేఖర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేడమోని భాస్కర్, రైతులు, పార్టీ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాలువా, దుస్తులతో కార్మికులకు సన్మానం



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ మండలం గగ్గలపల్లి గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను జెఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు జమ్ముల సతీష్ రెడ్డి, దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వారిని సన్మానించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 2020-21వ సంవత్సరం కరోనా విజృంభణ సమ యంలో గ్రామంలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్ట లేనివని, ఆ సమయం లో వారు తమ ప్రాణాలను పణంగా పెట్టి, కుటుంబాలను విస్మరించి ధైర్యంతో పని చేశారన్నారు. అదేవిధంగా కార్వాంగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివే పేద విద్యార్థులకు జెఎస్ఆర్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్స్, స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారని, అలాగే పాఠ శాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జెఎస్ఆర్ ఫౌండేషన్ వారు నిర్వహి స్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొ రేట్ స్థాయిలో పోటీ పడాలంటే జె ఎస్ ఆర్ లాంటి స్వచ్ఛంద సంస్థ దాతల సహకారం కచ్చితంగా అవసరం ఉంటుందని, మరీ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశా లలో మౌలిక వసతులు సమకూర్చడానికి దాతలు ముందుకు రావాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డంపల్లి సత్యనారాయణ రెడ్డి, నాయ కులు పోల్దాస్ రాము, జి.మధుసూదన్ రెడ్డి, జయకృష్ణ పాల్గొన్నారు.

విజయవంతమైన రక్తదాన శిబిరం



నవతెలంగాణ-కందనూలు

78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నాగర్‌కర్నూల్ మైల్ స్టోన్ యూత్ ఆధ్వర్యంలో స్వతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విజయవంతంగా 6వ సారీ స్వచ్ఛంద రక్తదాన శిబిరం పాలమూరు రక్త నిధి వారి ఆధ్వర్యంలో యూత్ సభ్యులు డాక్టర్ మని ప్రకాష్, డాక్టర్ రాజేష్ పర్య వేక్షణలో 80 యూనిట్ల రక్తాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యు లు మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో యువకుల పాత్ర అతి ముఖ్యమైనదని అందుకుగాను మైల్ స్టోన్ యూత్ యువతను ప్రోత్సహించేందుకు ముందుండి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తీగల సురేంద్ర, జంగిడి తేజ, సురేందర్ రెడ్డి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలకు పోడియం బహుకరన

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని రాళ్లచెరువు తండాలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంద ర్భంగా యూపీఎస్ పాఠశాలకు అదే గ్రామానికి చెందిన రాత్లావత్ పాండు జ్ఞాపకార్థం వారి కుమారుడు రాత్లావత్ శ్రీనివాస్ పాఠశాలకు పోడియంను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన వంతు సహాయం గా పాఠశాలకు మనుముందు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సుధీర్, పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రఘు జంపుల, ఉషశ్రీ, డానింగ్ టన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నేనావత్ శాంతి, పంచాయతీ కార్యదర్శి ఇంతియాజ్ వున్నారు.



ఆదర్శ ఉపాధ్యాయుడికి జర్నలిస్టు పరశురాం సన్మానం





నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ పట్టణ కేంద్రంలోని ఉయ్యాలవాడ ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు రాజన్నను (యాంకర్ పార్ట్) ఆదర్శ ఉపాధ్యాయుని గా గుర్తిస్తూ, జర్నలిస్ట్ పరుశురాం, 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభ సంద ర్భంగా శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా పరుశురాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయుడు(రాజన్న) నేటి సమాజానికి ఆదర్శంగా ఉండాలని భావించి, తను విధు లు నిర్వహిస్తున్న ఉయ్యాలవాడ ప్రభుత్వ పాఠశా లలోనే తన కుమారుడిని చేర్పించి ఉద్యోగ, ఉపాధ్యా య సమాజానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అనం తరం ఉపాధ్యాయులు రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడమే తన జీవిత లక్ష్యమని, నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేయడమే అంతిమ లక్ష్యమన్నారు. బడి అంటే బ్రతుకు బాట, మన భవితకు బాట అని, నవ సమాజ నిర్మాణానికి పునాదులు నేటి తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు తీర్చిదిద్దుకుంటుందనే కొఠారి కమిషన్‌ను తను బలంగా విశ్వసిస్తానన్నారు. ఈనా టి పసి పిల్లల చిరునవ్వులే రేపు వికసించు పుష్పాలుగా, ఫలాలుగా, నవసమాజ నిర్మాతలుగా, పాలకులుగా, అధికారులుగా, న్యాయవాదులుగా, గురువులుగా, ఉపాధ్యాయులుగా ఎదగాలని ఆశీర్వదిస్తున్నానన్నారు. ఇంకా, తన స్వంత కుమా రుడిని తాను పనిచేస్తున్న పాఠశాలలోనే చదివిస్తూ సామాజిక స్పృహ, విలువలు, మానవ సంబంధాలు, బంధుత్వాలు, విద్య పరంగా ఇతర అన్ని రంగాల్లో తన పాఠశాలలో చదివే పిల్లలందరూ రానించుటకు తాను ఆహర్నిశలు శ్రమిస్తున్నానని అన్నారు. తన ప్రస్థానం 2002 సంవత్సరం డీఎస్సీలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా నియామకం జరిగిందన్నారు.

తన సంతానం ఇద్దరు పిల్లల్లో ఒక పాప ఒక బాబు. గత విద్యా సంవత్సరం మండల పరిధిలోని శ్రీపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేసి, బదిలీపై ఉయ్యాలవాడ ప్రాథమిక పాఠశాలకు రావడం జరిగిందన్నారు. తను పనిచేసే పాఠశాలలోని విద్యార్థులంతా మంచివిద్య ను పొంది నైపుణ్యవంతులు కావాలని, పాఠశాల బలోపేతం తన కోరికని ఈ ప్రయత్నం చివరి వరకు కొనసాగిస్తూనే ఉంటానన్నారు.నేటి సమాజంలో సామా జిక స్పృహ కలిగిన జర్నలిస్ట్‌గా పరుశు రాంను ఉపాధ్యాయులు రాజన్న అభినందించారు.

78వ స్వాతంత్ర్య వేడుకల దృశ్యమాలిక..



కల్వకుర్తిలో..



తిమ్మాజిపేటలో..



పెంట్లవెల్లిలో..



బిజినపల్లిలో..



బల్మూర్‌లో..



అచ్చంపేటలో..



వెల్దండలో..



ఉప్పునుంతలలో..



తెలకపల్లిలో..



గెస్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలి

- అతిథి అధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ
- ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డికి వినతి

కందనూలు : గెస్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలని అతిథి అధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షులు కావాలి కృష్ణ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 మంది గెస్ట్ లెక్చరర్ల సమస్యల పరిష్కరించాలని గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతిథి అధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ కళాశాలల అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలుగా శ్రమిస్తున్నామని. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. అనంతరం డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ మీ సమస్య ప్రభుత్వ దృష్టిలో ఉన్నది కచ్చితంగా మీకు న్యాయం చేకూరుతుందని హామీ ఇచ్చారు. ఈ వినతి పత్రం ఇస్తున్న సమయంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ,స్థానిక జిల్లా కలెక్టర్ సమక్షంలో సమస్యలు పూర్తిగా వివరించడం జరిగింది. కార్యక్రమంలో యూనియన్ హిస్టరీ డైనమిక్ లెక్చరర్ గంధం నాగరాజు, పురుషోత్తం, కూర్మన్న, అల్తాఫ్ పాల్గొన్నారు.

పాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా భాద్యతలు చేపట్టిన డాక్టర్ పి.రాములు



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలం పాలెంలోని శ్రీ వెంకటేశ్వర పరభుత్వ ఆర్ట్స్ ఆండ్ సైన్స్ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ పి. రాములు గురువారం భాద్యతలు చేపటారు. మహబూబ్‌నగర్ ఎంవీఎస్ డిగ్రీ కళాశాల నుండి ఇటీవలే బదిలీపై వచ్చిన వీరికి సోమవారం తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ కార్యాలయం నుండి ఎఫ్ఏసి ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ ఉత్తర్వులు రావడంతో గురువారం భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారికి కలశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్‌గా భాద్యతలు చేపట్టిన డాక్టర్ పి.రాములు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి అందరం కలిసి పని చేద్దామన్నారు. కళాశాల కు లభించిన అటానమస్ (స్వయంప్రతిపత్తి)ను పూర్తిగా ఉపయోగించుకొని నాగర్‌కర్నూల్ జిల్లాలోని విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన మెరుగైన విద్యను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ వర్కాల శ్రీనువాసులు, అధ్యాపక భృందం శుష్మ, నాగరాజు, శివ, రామకృష్ణ, నాగలింగం, స్వప్న, మహేశ్వర్ జి, ప్రవళిత, మనోజ్ కుమార్, ప్రకాష్, సందు యాదగిరి, అధ్యాపకేతర భృందం సీనియర్ అసిస్టెంట్ కవిత, అక్బర్, కురుమయ్య బాలస్వామి, నగేష్‌లు పాల్గొన్నారు.

స్పీక్, గ్రీన్ స్టార్ ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో.. విద్యార్థులకు బహుమతుల ప్రధానం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం కుడికిల్ల గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకలలో భాగంగా స్పీక్ మరియు స్టార్ ఫర్టిలైజర్స్ యొక్క కంపెనీ బ్యాగులను మరియు నోటు పుస్తకాలను విద్యార్థులకు ప్రధాన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా మార్కెటింగ్ అధికారి కే నాగరాజు,డెవలప్మెంట్ ఆఫీసర్ టి అఖిల్ మాట్లాడుతూ విద్యార్థులను బాగా చదువుకుని పై చదువులు చదివి మీరు చదువుకునే పాఠశాలకు మీ గ్రామానికి మరియు ఈ దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలనివిద్యార్థులకు సూచించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు 78వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండల జడ్పిటిసి, గ్రామ సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గెల్వలాంబ మాత ఉత్సవాల పోస్టర్ విడుదల.



నవతెలంగాణ-వంగూరు

వంగూరు మండల కేంద్రంలో ఈ నెల 24 నుండి 28 వరకు జరగబోయే శ్రీ గెల్వలాంబ మాత ఉత్సవాల పోస్టర్ విడుదల ఆలయ చైర్మన్ అందుగుల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఉత్సవాల పోస్టర్ను విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై మహేందర్ పాల్గొని వారి చేతుల మీదగా పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగనున్న ఉత్సవాలకు భక్తులకు అన్ని ఏర్పాట్లు నీటి వసతి అచ్చంపేట కల్వకుర్తి డిపోల నుండి ప్రత్యేక బస్సుల సౌకర్యం సాంస్కృతిక కార్యక్రమాలు పోలీస్ బందోబస్తు అన్ని వసతులు ఉంటాయని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్రావు రమేష్ గౌడ్ గణేష్ రావు హరినాథ్ హమీద్ జనార్ధన్ నరేందర్ గౌడ్ కృష్ణయ్య సురేష్ ఎల్లాగౌడ్ రమేష్ గఫూర్ సుమన్ రాఘవేందర్ సతీష్ మల్లేష్ దశరథం తదితరులు ఉన్నారు.

గౌడ సంఘం నూతన మండల కమిటి ఎన్నిక



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలోని ఆర్ఆర్ మిని ఫంక్షన్ హాల్ గురువారం మండల గౌడ సంఘం నూతన కమిటిని ఎన్నుకున్నట్లు ఆసం ఘం గౌరవ అధ్యక్షుడు నాయినోళ్ల బాల్రాజు గౌడ్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా అంతటి వేణుగోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులుగా చంద్రగౌడ్, స దర్శన్ గౌడ్, భగవంత్ గౌడ్లు, ప్రధాన కార్యదర్శిగా దామోదర్ గౌడ్, సహాయ కార్యదర్శిగా శంకర్ గౌడ్, కోశాధికారిగా శ్రీశైలం గౌడ్, సాంస్కృతిక కార్యదర్శులుగా నారాయణ గౌడ్, కురుమూర్తి గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్గా సాయి కిరణ్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ గౌడ్, నరేందర్ గౌడ్, తిరుపతయ్య గౌడ్, గౌరవ సలహాదారులుగా మల్లయ్య గౌడ్, రాజేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రామన్ గౌడ్లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే మండల మహిళ గౌడ సంఘం కమిటి అధ్యక్షురాలిగా ప్యాట అమృతమ్మ, ఉపాధ్యక్షురాలిగా నాయిని సంధ్య, ప్రధాన కార్యదర్శిగా శిరీష, కోశాధికారిగా శ్రీదేవిలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులను గౌడ సంఘం సభ్యులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు.